



# హత్య

— జింబో

జన్మలంటూ వుంటే ఏ జన్మలో చేసుకున్న పాపమో ఆ సంఘటనని చూడటం. క్షమించాలి. ఇంతకు మించి మరో ఉపమానం దొరకలేదు. ఆ దుర్ఘటనని చూసి వెళ్ళిపోతే పుణ్యమైనా వుండేది. కానీ నా రెండో పాత్ర నన్ను వూరుకోనివ్వలేదు. కళ్ళు మూసుకుని నా దారిన నేను పోనందుకు తగిన ఫలితాన్ని అనుభవించాను. అందుకు నన్ను నేను లక్షా తొంభైసార్లు తిట్టుకున్నాను.

ఆ రోజు ఆదివారం. సాయంత్రం నాలుగవుతూంది. సైకిల్ మీద సిద్ధిపేటకి బయల్దేరాను. గతుకుల రోడ్డు. రోడ్డు ఇంకా రిపేర్‌లోనే వుంది. డాబా హోటల్ దాటి సిద్ధిపేట వూరు పొలిమేరల్లో ఆ దుర్ఘటన జరిగింది. సిద్ధిపేట నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ సైకిల్ మీద వెళ్తున్న ఓ వ్యక్తిని ఢీకొట్టింది. ఆ తాకిడికి ఆ వ్యక్తి ఎగిరి రోడ్డుమీద పడ్డాడు. తలకి బలమైన

# ఉచ్చిలి



కట్టు–ఆనకట్టలు కట్టు
ప్రవాహాన్ని రెండుగా ఖండిస్తావో బతుకుల్లో కందకాలే తవ్వుతావో
ఆనకట్టల్తోపాటు అడ్డుకట్టలు గట్టు
అంతా దేశంకోసమే కాసేపు అభివృద్ధి పేరు చెప్ప
చొప్పదంటు మాటల్లో సస్యశ్యామల స్వప్నాల గూర్చి చెప్ప
లాకట్టుపెట్టే ధరిత్రి సంగతికేం
తరలిపోయే సంపద సంగతికేం
మారకద్రవ్యం గురించి చెప్ప

నరుకు–అడవుల్ని నరుకు
మనుషులు నాటేసుకున్న చెట్లను కూల్చు
చెట్లను నాటేసుకున్న మనుషుల్ని కూల్చు
వృక్ష కళేబరాలపైన ప్రాజెక్టులు లేవాల
జనపదాల మీదుగా జనజీవన పథాల మీదగా
నీళ్లతోనో కన్నీళ్లతోనో జలాశయాలు నిండాల
భూమి శిరస్సుపై రంధ్రాలు పడనీ
కాలికింద నేల కదలబారనీ
నిర్మించు–ప్రాజెక్టుల్తోపాటు ప్రమాదాలు నిర్మించు
నిపుణుల కొనుగోలు, ప్రమాణాల తారుమారు
వాస్తవాలకేం గణాంకాలు ప్రదర్శించు
ఊళ్ళన్నీ గుడిసెలే–ఊళ్ళు ఖాళీ చేయించు
దేశమంతా ఊళ్ళే–దేశాన్ని ఖాళీ చేయించు
చెట్టుమీదా చేనుమీదా మమకారాలుంటాయి–
హృదయాల్ని ఖాళీ చేయించు
భూమితో పుట్టిన దాన్నల్లా దుంప నాశనం చేసి
ప్రాణికీ ప్రకృతికీ అసహజ వైరాన్ని కల్పించు
ధిక్కారాలూ ఆర్తనాదాల మీద హుందాగా
అభివృద్ధి మంత్రజలం జల్లు

* * *

ఆగు–ఇప్పుడు జవాబు చెప్ప
అభివృద్ధి ఎవరి కోసం? సంపద గాలం ఎవడి చేతుల్లో ఉంది?
ఇక్కడ మట్టికీ మనిషికీ దూరం ఉందా
ఉనికీ ఊపిరీ బరువూ బాధా ఒక్కటే అయినప్పుడు
ఇక్కడ మనిషికీ మానుకీ తేడా వుందా
మనిషి కదిలే చెట్టు
చెట్టు కదలని మనిషి
నేలనుంచి వాటిని విడదియ్య లేవు
ఇక్కడ తెలియం దెవరికి!
రాజ్యం పెద్ద ఆంబోతెద్దు
జనమంటే దానికి మా ఉచ్చిలి
వెంటబడి కుమ్మటమే దాని పని
చెట్టుమీద పిట్టల్ని లేపినట్టు మూలాలు కదిలించటమే దానిపని
విత్తనాలు జనం కష్టంలో మొలకెత్తటం
పంట గోసుకునే చేతులు పరాయి సీమల్లో ఉండటం రాజకోట రహస్యం
బురుజుల చాటున బేరసారాల చీకటి నీడల్లో
జనానికందని పళ్ళు స్వజనాని కందటం రాజకోట రహస్యం
రాజ్యాలూ రహస్యాలూ నిలవని కాలం వచ్చింది
నీకు తెలుసో లేదో, కోటలు కట్టేదీ పడగొట్టేదీ జనమే
భూమి ఒక నిర్నిద్ర నేత్రం
మనిషినీ ప్రకృతినీ కురూపులుగా మార్చే ప్రతి విద్రోహాన్నీ
అది రెప్పెయ్యకుండా గమనిస్తుంది
భూమి పుత్రులు వీరులు
తల్లి పచ్చని వలువలూడ్చే ప్రతి దుశ్శాసనాన్నీ వాళ్ళు ప్రతిఘటిస్తారు
ఎలమీదకొచ్చి ఆంబోతెద్దుల మట్టై పొగరు పిండుతారు

– పాపినేని శివశంకర్

గాయాలై రక్తంతో మడుగైంది. హతాశుడనైపోయాను. క్షణం క్రితం వరకు హాయిగా వెళ్తున్న వ్యక్తి ఎంతలో ఎలా మారిపోయాడు. యాక్సిడెంట్ తర్వాత లారీని అక్కడే వదిలేసి లారీ డ్రైవర్ పారిపొయ్యాడు. ఆ వ్యక్తి రోడ్డుమీద కొట్టుకుంటున్నాడు. ఆ బీభత్స దృశ్యంతో గుండె విపరీతంగా కొట్టుకోవడం మొదలైంది. అక్కడి నుంచి వెళ్ళిపోదామనుకున్నాను. నా రెండో పాత్ర మేల్కొంది. ఆ వ్యక్తికి సహాయం చెయ్యమని నన్ను ఆదేశించింది. సైకిల్ అక్కడ పడవేసి ఆ వ్యక్తి దగ్గరికెళ్ళాను. త్వరగా హాస్పిటల్‌కి తీసుకెళ్తే బ్రతకొచ్చేమోననిపించింది. ఎదురుగా వస్తున్న ఆటోని ఆపి ఆటోడ్రైవర్ సాయంతో అతన్ని హాస్పిటల్‌కి తీసుకు వెళ్ళాను.

మూడు కిలోమీటర్ల దూరంలో వుంది హాస్పిటల్. నా బట్టలు చేతులు అన్ని రక్తంతో తడిసిపోయాయి. వార్డ్‌బాయ్ ఇద్దరు ఆయాలు తప్ప అక్కడ ఎవరూ లేరు. వార్డ్ బాయ్ సాయంతో ఆ వ్యక్తిని వార్డులోకి తీసుకు వెళ్ళాం. ఆయా డాక్టరుకి ఫోన్ చేసింది. అరగంట తర్వాత డ్యూటీ డాక్టర్ వచ్చాడు. అతని ముఖం చిరాగ్గా వుంది. ఆయనకి ముప్పై ఏళ్ళుంటాయేమో. ప్రైవేట్ ప్రాక్టీస్‌ని వదిలిపెట్టి వచ్చినందుకు బాధగా వున్నట్టుంది. గాయాలైన వ్యక్తివైపు చూశాడు. అతన్ని ఎవ్వరు తీసుకొచ్చినారని ఆయాని అడిగాడు. ఆయా నన్ను చూపించింది.

"అతని పరిస్థితి చాలా సీరియస్‌గా వుంది. హైదరాబాద్ తీసుకెళ్ళాలి. ఇక్కడ రక్తం దొరకదు. ఆపరేషన్ కూడా అవసరం వుండొచ్చు" చెప్పాడు. పేషంట్‌ని కనీసం చూడను కూడ చూడకుండా.

నా పరిస్థితి అంతా చెప్పాను.

ఎందుకు తెచ్చావన్నాడు. ఏం చెప్పాలో తోచలేదు. లారీ నెంబర్ గురించీ, డ్రైవర్ గురించీ అడిగాడు. తెలియదని చెప్పాను. నా పేరూ, అడ్రస్ అడిగి వ్రాసుకున్నాడు. నా సంతకం తీసుకున్నాడు. యాక్సిడెంట్ ఇంటిమేషన్ వ్రాసి పోలీస్ స్టేషన్‌లో ఇవ్వమని చెప్పాడు. మిగతా విషయాలు వాళ్ళు చూసుకుంటారని చెప్పాడు. నాకు భయమేసింది.

వెంటనే అక్కడి నుంచి పరుగు తీశాను. యాక్సిడెంట్ జరిగిన స్థలం వద్దకొచ్చాను. లారీ ఇంకా అక్కడే వుంది. నంబర్ నోట్ చేసుకున్నాను. అక్కడి నుంచి నా సైకిల్ తీసుకుని పోలీస్ స్టేషన్‌కి వెళ్ళాను. అక్కడి వాతావరణాన్ని చూస్తే భయమేసింది. ఇంటికి వెళ్ళిపోదామా అనిపించింది. మృత్యుముఖంలో వున్న ఆ వ్యక్తి పరిస్థితి గుర్తొచ్చింది. సైకిల్‌ని పక్కన ఆపి స్టేషన్ లోకి వెళ్ళాను. సెంట్రీ నన్నూ నా బట్టల్ని చూసి ఆపి విచారించాడు. విషయమంతా చెప్పాను. లోనికి

పంపించాడు. ఎస్సై లేడు. వెనుక రూంలో హెడ్ కానిస్టేబుల్ వున్నాడని చెప్పాడు. వెనక రూం వైపు భయం భయంగా వెళ్ళాను.

కుర్చీ మీద కూర్చుని, టేబిల్ పైన కాళ్ళు పెట్టి సిగరెట్ త్రాగుతూ హెడ్ కానిస్టేబుల్ కన్పించాడు. అతని కెదురుగా ఎవరో వ్యక్తి చేతులు కట్టుకుని నిల్చున్నాడు. గుండె నిండా ధైర్యం తెచ్చుకొని అక్కడికి వెళ్ళాను.

"ఏమిటి" అన్నట్టు నా వైపు చూశాడు.

డాక్టర్ ఇచ్చిన ఇంటిమేషన్ అతనికిచ్చాను. చూశాడు. నా వైపు వింతగా చూశాడు.

"ఏం పేరు?" అడిగాడు అదోలా ముఖంపెట్టి.

చెప్పాను.

"వూరు?"

చెప్పాను.

"ఏం చేస్తుంటావు"

చెప్పాను.

"ఎక్కడ జరిగింది"

చెప్పాను.

"ఎన్ని గంటలకి జరిగింది"

చెప్పాను.

"ఎట్లా జరిగింది"

చెప్పాను.

"లారీ నెంబర్"

చెప్పాను.

"డ్రైవర్ పేరేమిటి?"

"తెలియదు సార్! అతను యాక్సిడెంట్ కాగానే పారిపోయాడు."

"అతన్ని ఎందుకు పట్టుకోలేదు"

ఏం చెప్పాలో తోచలేదు.

"దరఖాస్తు వ్రాసుకొచ్చావా?"

"లేద్సార్! ఇప్పుడు వ్రాసుకొస్తాను"

కొంచెంసేపు ఆలోచించి, టేబిల్ డ్రాయర్ మంచి తెల్ల కాగితాలు తీసి "వీటి మీద సంతకాలు పెట్టు" అన్నాడు.

తెల్ల కాగితాల మీద సంతకాలు పెట్టాలా వద్దా సంకోచించాను.

"ఏం సంగతీ, బాగా ఆలోచిస్తున్నావు సంతకాలు పెట్టమంటే" గద్దించాడు.

దాంతో ఆలోచించకుండా సంతకాలు పెట్టాను.

ఆ తర్వాత అక్కడి నుంచి వెళ్ళొచ్చా? అన్నట్టుగా అతని వైపు చూశాను.

"అమీన్ సాబ్ అరగంటలో వస్తారు. అప్పటి దాకా బయట చెట్టుక్రింద కూర్చో" ఆర్డరేశాడు.

"ఆ వ్యక్తి పరిస్థితి సీరియస్‌గా వుంది. హైదరాబాద్ తీసుకెళ్ళాలిట సార్" గుర్తుచేశాను.


"నువ్వే తీసుకు పోకపోయావు" వ్యంగ్యంగా జవాబిచ్చాడు.

మారు మాట్లాడకుండా బయట చెట్టుక్రింద

## ట్యూబ్ కాదు, బ్రెయిన్ ముఖ్యం

ఏదయినా ఒక పనిని సాధించాలన్న పట్టుదల, దీక్ష వున్నప్పుడు ఎంత తక్కువ ఉపకరణాలతోనయినా గొప్ప ఫలితాన్ని సాధించడానికి అవకాశం వుంటుంది. అది లేనినాడు – ఎన్నిగొప్ప ఉపకరణాలు, అధునాతన సౌకర్యాలు వున్నప్పటికీ సాధించే ఫలితం నామమాత్రంగానే వుంటుంది.

మనదేశంలోని లేబరేటరీలలో లభించే ఉపకరణాలు అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చి చూస్తే చాలా తక్కువ స్థాయికి చెందినవి మాత్రమే అనే విమర్శ ఈనాడు కూడా అప్పుడప్పుడూ వినపడుతూనే వుంటుంది. మరి– అలాంటప్పుడు స్వాతంత్ర్యపూర్వ పరిస్థితి గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.



ప్రముఖ భారతీయ శాస్త్రజ్ఞుడు సర్ సి.వి.రామన్ జీవించి వున్న రోజులలో లేబరేటరిలో 'x' రే ట్యూబ్‌తో ప్రయోగం చేస్తున్న విద్యార్థి – ఈ ప్రయోగాన్ని మనదేశంలో ఒక కిలోవాట్ శక్తిగల 'x' రే ట్యూబ్‌తో చేస్తుండగా – ఇంగ్లాండ్‌లో ఇదే ప్రయోగాన్ని అయిదు కిలోవాట్ల శక్తిగల 'x' రే ట్యూబ్‌తో చెయ్యడం జరుగుతుందని తన మిత్రులతో చెబుతూ వాపోయాడట.

ఆ సమయానికి అక్కడకు వచ్చిన సర్ సి.వి.రామన్ ఆ విద్యార్థితో "– మరేం ఫర్వాలేదు. ఈ సమస్యపై పది కిలోవాట్ల మేథస్సును ఉపయోగించు అంతకన్నా మంచి ఫలితం వస్తుంది!" అన్నాడట.

ఇలాంటి హెచ్చు శక్తిగల మేథస్సును ఉపయోగించడమే జరగకపోతే – ఒకనాడు మనకు ప్రఫుల్ల చంద్ర రేలు, జగదీశ్ చంద్రబోస్‌లు, రామన్‌లు వుండివుండే వారా!

-కోడూరి శ్రీరామమూర్తి

వచ్చి నిల్చున్నాను.

ఏడున్నర ప్రాంతంలో ఎస్సై వచ్చాడు. కాస్సేపటికి నన్ను పిలిచారు. హెడ్ కానిస్టేబుల్ అడిగిన ప్రశ్నలే మళ్ళీ ఎస్సై అడిగాడు. జవాబులు చెప్పాను. ఆ వ్యక్తిని హైదరాబాద్ తీసుకెళ్ళాల్సి వుంటుందని గుర్తుచేద్దామనుకున్నాను. కానీ ఏం చెబితే ఏమంటారోనని భయమేసి వూరుకున్నాను. కాస్సేపటికి హెడ్ కానిస్టేబుల్ దగ్గర అనుమతి తీసుకొని బయట పడ్డాను.

ఆ వ్యక్తి పరిస్థితి ఎలా వుందో, అతని బంధువులు ఎవరైనా తెలిసివచ్చినారేమో చూద్దామని సైకిల్ తీసుకుని హాస్పిటల్ వైపు వెళ్ళాను. ఇంకా అతని పరిస్థితి అలాగే వుంది. డాక్టర్ లేడు. ఎలాంటి ట్రీట్‌మెంట్ అతనికివ్వలేదు. ఆయా అక్కడ వుంది.

"అతని బంధువులెవరైనా వచ్చారా?" అడిగాను.

"ఇప్పుడే ఎవరో ఇద్దరు వస్తే హైదరాబాద్ తీసుకెళ్ళాలని డ్యూటీ డాక్టర్ చెప్పాడు. వాళ్ళు జీపు తీసుకు రావడానికి వెళ్ళారు" జవాబు చెప్పింది.

కాస్సేపట్లో వాళ్ళొచ్చారు జీపుతోబాటు. ఆ వ్యక్తిని జీపులోకి ఎత్తుకెళ్ళి కూర్చోబెట్టారు. ఒకరిద్దరు ఏడుస్తూ నిల్చున్నారు. ఆ తరువాత నేను ఇంటి ముఖం పట్టాను. ఓ రెండు రోజుల తర్వాత మళ్ళీ నన్ను స్టేషన్‌కి పిలిచారు. మళ్ళీ ఏవో ప్రశ్నలు అడిగారు. అప్పుడు తెల్సింది. ఆ వ్యక్తి బొల్లారం వెళ్ళేసరికి మరణించాడని. అతనికి సరైన ట్రీట్మెంట్ దొరికితే బ్రతికేవాడేమో. చాలాకాలం ఈ విషయం జ్ఞప్తికొచ్చేది. కాలక్రమంలో యాక్సిడెంట్ విషయమే మర్చిపోతున్న సమయంలో ఏడాదిన్నర తరువాత ఒక రోజు ఉదయం కానిస్టేబుల్ వచ్చాడు మా ఇంటికి. మా ఇంట్లో వాళ్ళందరూ భయపడిపోయారు. నేనూ కొంత గాబరా పడ్డాను. అతను కోర్టు సమన్ తెచ్చాడు. సంతకం చేసి తీసుకున్నాను. సమన్‌లో తెలిపిన తేదీన కోర్టుకొచ్చి యాక్సిడెంట్ కేసు సాక్ష్యం చెప్పాలన్నాడు. ఆ రోజు రావట్లైతే వారంట్ అవుతుందని హెచ్చరించాడు. ఆ సమన్ కాగితాన్ని భద్రంగా నా జేబులో పెట్టుకున్నాను.

రోజులు లెక్కపెట్టుకుంటూ వుండగా ఆ రోజు రానే వచ్చింది. ఉదయమే లేచి రెడీ అయ్యాను. సైకిల్ తీసుకుని కోర్టుకి బయల్దేరాను. అది మొదటిసారి కోర్టుకి వెళ్ళడం. పదో తరగతి పరీక్షకి వెళ్తున్నట్టుగా అన్పించింది. ఆ రోజు సంఘటనంతా గుర్తుకు వచ్చింది. మనస్సంతా బాధతో నిండిపోయింది. పదిగంటల ప్రాంతంలో కోర్టు దగ్గరికి వచ్చాను.

ఆదొక పురాతనమైన బిల్డింగ్. అప్పటికే అక్కడ చాలామంది వున్నారు. ఎవరికి వాళ్ళు సంభాషించుకుంటూ వున్నారు. బస్సు ప్లాట్‌ఫారంలాగే అన్పించింది. స్త్రీలు కూడా వున్నారు. ఓ మూలన నిల్చొని వున్నారు. వాళ్ళని చూస్తూ కుర్రవాళ్ళు

జైలు నుంచి తీసుకొచ్చిన ఖైదీలను దూరంగా నిల్చోపెట్టి కొంత మంది పోలీసులు కాపలా కాస్తున్నారు. వరండాలో స్థలంలేక కొంత మంది దూరంగావున్న వేపచెట్ల క్రింద బాతాఖానీ కొడ్తున్నారు. కొంతమంది బీడీలు కాలుస్తున్నారు. ఇంకా కొంతమంది చుట్టలు సిగరెట్లు కాలుస్తున్నారు. న్యాయవాదులు కోర్టులోకి పోతూ వస్తూ వున్నారు. ముద్దాయిలని పిలుస్తున్నారు. తమ పిలుపు వినరాగానే వాళ్ళు పరుగు పరుగున కోర్టు హాల్లోకి వెళ్తున్నారు. బయట గొడవ ఎక్కువ కావడంతో కోర్టు అటెండర్ వచ్చి అందరినీ దూరంగా తరిమేశాడు. గొడవెందుకని నేను దూరంగా వెళ్ళి నిల్చున్నాను.

గంటన్నర తరువాత సాక్షులని పిలవడం కూడా మొదలైంది. టీ త్రాగాలనిపించింది. కానిస్టేబుల్ని అడిగాను. నీ కేసు పిలుస్తారు వెళ్ళొద్దని చెప్పాడు. చేసేదేమీ లేక అసహనంగా అక్కడే నిల్చున్నాను.

నా పేరుని గట్టిగా హాజరిహ్హై అని కోర్టు అటెండర్ పిలిచాడు. టక్కున కోర్టు హాల్లోకి వెళ్ళి నిల్చున్నాను. ఎక్కడ నిల్చోవాలో అర్థం కాలేదు. ఎ.పి.పి. దగ్గిరికి వెళ్ళాను. అతను బోనులో నిల్చోమని చెప్పాడు.

అదొక చిన్న హాలు. దాదావు సగం వరకి ఆక్రమించిన బెంచి. దాని మీద ఎత్తైన కుర్చీ. వల్లటి దుస్తుల్లో శోక దేవునిలా మేజిస్ట్రేట్. ముప్పై ఐదేళ్ళుంటాయేమో బోను ఎక్కగానే గుండె వేగంగా కొట్టుకోవడం మొదలైంది. ముఖంనిండా చెమటలు పట్టున్నాయి. నాకు నేనే ధైర్యం చెప్పుకున్నాను. బెంచి క్లర్క్ దేవుని మీద ప్రమాణం చేయించాడు. నా పేరు ఇతర వివరాలు అడిగి వ్రాసుకున్నాడు. ఆ తరువాత ఎ.పి.పి. నన్ను అడగటం ప్రారంభించాడు. అతని ఛాంబర్లో చదివిందే చెప్పాను. నేను చూసిందీ, చూడనిదీ అంతా దేవుని మీద ప్రమాణం చేసి చెప్పాను.

"ముద్దాయి న్యాయవాది మిమ్మల్ని ప్రశ్నిస్తారు. అర్థం చేసుకుని సమాధానాలు చెప్పండి" ఎ.పి. పి. నాకు చెప్పి తన కుర్చీలో కూర్చున్నాడు.

సైకిల్ మీద ప్రయాణం. మూడు నాలుగు గంటల నుంచి నిల్చోవడం. కాళ్ళు పీకుతున్నాయి. ఇంకా గుండె వేగంగా కొట్టుకుంటూనే వుంది.

ముద్దాయి న్యాయవాది బోను దగ్గిరి కొచ్చాడు. అతనికి కూడా ముప్పై ఐదేళ్ళుంటాయేమో. నాలాంటి సాక్షుల్ని చాలా మందిని చూసి వుంటాడేమో.

"నీ పేరేమిటి?" ప్రశ్నించాడు నా కళ్ళల్లోకి సూటిగా చూస్తూ.

చెప్పాను. ఆ తరువాత వూరి పేరూ వృత్తీ ఇతర వివరాలు అడిగాడు. జవాబులు చెప్పాను. మేజిస్ట్రేట్ అన్నీ వ్రాసుకుంటున్నాడు.



## 'శభాష్ బోస్!'

తనదైన మార్గంలో దేశాన్ని స్వతంత్రం చేయాలని తన జీవితాంతం పరిశ్రమించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ సంభాషణా చాతుర్యంలో సార్థక నామధేయుడు.

లండన్‌లో ఏర్పాటైన ఒక సమావేశంలో భారతదేశాన్ని దాస్యశృంఖలాల నుంచి విముక్తం చేయాల్సిన ఆవశ్యకత గురించి బోస్ ఉపన్యసిస్తున్న సందర్భంలో ఆ సభలో ఉన్న ఒక ఆంగ్లేయుడు లేచి "మీరు మా ఆంగ్లేయుల్ని తక్కువగా అంచనా వేసినట్లున్నారు. మాది రవి అస్తమించని విశాల సామ్రాజ్యం తెలుసా?" అని ప్రశ్నించాడు ఆవేశంగా.

బోస్ చిరునవ్వులు చిందిస్తూ ఏమాత్రం తొణకకుండా "అవును బ్రదర్ ఆవిషయాన్ని నేనూ అంగీకరిస్తాను. కానీ మీకు తెలియని నిజం ఒకటి ఉంది. సూర్యుడు మీ సామ్రాజ్యంలో మాత్రమే ఎందుకు అస్తమించడో తెలుసా? ఆయన కూడా చీకట్లో మిమ్మల్ని విశ్వసించడు కనుక."

తమాషా ధోరణిలో ధైర్యంగా ఇచ్చిన ఆ సమాధానానికి సభికులందరితో బాటు పాపం ఆ ఆంగ్లేయునికి కూడా నవ్వక తప్పింది కాదు.

— గొల్లాపిన్ని (పాణ్యం) వసుంధరాదేవి.

"ఆ రోజు దేనిపైన బయల్దేరావు"

"నా సైకిల్ పైన"

"ఎన్ని గంటలకి బయల్దేరావు"

"నాలుగ్గంటల ప్రాంతంలో"

"లారీ ఎక్కడ నుంచి వస్తూంది"

"సిద్ధిపేట వైపు నుంచి"

"మృతుడు ఎటు వెళ్తున్నాడు?"

"కరీంనగర్ వైపు"

"దేనిపైన వెళ్తున్నాడు?"

"సైకిల్ పైన"

"అతనిది ఏవూరు?"

"తెలియదు"

"ఏం పేరు"

"తెలియదు"

"అతను ఎవరో, ఏవూరో తెలియగానే హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళావా?"

ఏం చెప్పాలో తోచలేదు. "అవునని" చెప్పాను.

"ఎంతవరకి చదువుకున్నావు"

"ఇంటర్మీడియెట్"

"ఫిర్యాదు నువ్వే ఇచ్చావా?"

"అవును"

"నువ్వే వ్రాశావా"

"లేదు"

"ఎవరు రాశారు?"

"......"

"తెలియదా?" రెట్టించాడు.

"తెలుసు"

"స్టేషన్లో ఎవరో వ్రాశారు"

"చదువుకున్నవాడివి కదా! నువ్వెందుకు వ్రాసి ఇవ్వలేదు?"

"అబద్ధం"

"నీ నిర్లక్ష్యం వల్లే యాక్సిడెంట్ జరిగింది. దాన్నించి తప్పించుకోవడం కోసం పోలీసులతో కుమ్మక్కై ఈ ముద్దాయిపై తప్పుడు కేసు పెట్టించావు"

"అబద్ధం"

"నువ్వే యాక్సిడెంట్ చేశావు కాబట్టి, కేసు నుంచి తప్పించుకోవడం కోసం మృతుణ్ని హాస్పిటల్ తీసుకెళ్ళావు"

"అబద్ధం".

ఇలాంటివే ఇంకా చాలా ప్రశ్నలు అడిగాడు. అన్నింటికీ "అబద్ధం" "అబద్ధం" చెప్పడం మినహా ఏమీ చెయ్యలేకపోయాను. కురు సభలో ద్రౌపదిలా అయిపోయింది నా పరిస్థితి. నన్ను ఆదుకోవడానికి ఎవరూ లేరు. క్రాస్ ఎగ్జామినేషన్ అయిపోయేసరికి అలసిపోయాను. బి.పి. పెరిగిపోయింది. మెదడు మొద్దుబారిపోయింది. వాంగ్మూలంపై సంతకం పెట్టి బోనులోంచి బయటపడ్డాను. మరేదో ఉచ్చులో బిగుసుకున్నానని భయమేసింది.

ఏం చెయ్యాలో తోచలేదు. ఎ.పి.పి. కోసం కోర్టు హాలు బయట వెయిట్ చేస్తూ నిల్చున్నాను. రెండు గంటల ప్రాంతంలో అతను బయటికి వచ్చాడు. ఆదుర్దాగా అతని దగ్గిరికి వెళ్ళాను.

"నాకేమైనా చుట్టుకుంటుందా సార్" భయం భయంగా అడిగాను.

"ఏ కాదులే" నవ్వుతూ జవాబిస్తూ స్కూటర్ స్టాండ్ వైపు వెళ్ళిపోయాడు. కానిస్టేబుల్ కన్పిస్తే అతని వద్దకి కూడా వెళ్ళి అడిగాను. అతనూ అలాగే సమాధానం చెప్పాడు.

సైకిల్ తీసుకుని కోర్టు నుంచి బయటకొచ్చాను. భారంగా వుంది. ఏదో కోల్పోయినట్టుగా వుంది. ఎంతటి దుర్గతి. ఎంత మనో వ్యథ. ఏమీ కాదంటారు వాళ్ళు. ఎటు తిరిగి ఎటు వస్తుందో. ఏదో ఉచ్చు బిగుసుకున్నట్టు అనిపించింది. ఏదో ఊబిలోకి కూరుకు పోతున్నానని అన్పించింది. భయం భయంగా ఇంటిదారి పట్టాను. వీటన్నింటికీ కారణం నా రెండో పాత్ర. నా రెండో పాత్ర మీద కోపం ముంచుకొచ్చింది. ఇలాంటి పరిస్థితి మళ్ళీ రాకుండా వుండటానికి నా రెండో పాత్రని హత్య చెయ్యాలనుకున్నాను. దగ్గర్లో వున్న ఓ షాపుకు వెళ్ళి ఓ కత్తి కొనుక్కున్నాను. ◆